# క్రైస్తవుల సంక్షేమానికి కృషి



ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి



శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మర్రి, ఎంపి అభ్యర్థి రాగిడి



ఫస్ట్ సీఎస్ఈ హోలో క్రాస్ చర్చిలో ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

**చర్లపల్లి, మార్చి 31**: క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ ఈసీఐఎల్ కమలానగర్‌లోని ఫస్ట్ సీఎస్ఈ హోలో క్రాస్ చర్చి పాస్టర్ రాహుల్ పాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసయ్య దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన కోరారు. క్రైస్తవుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ప్రతినిధులతో పాటు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గౌతంనగర్‌లో..**

**నేరేడ్‌మెట్**: గౌతంనగర్ డివిజన్ హిల్‌టాప్ కాలనీ బాప్టిస్ట్ చర్చి, తుకారంగేట్ సమీపంలోని కార్మెల్ హిల్‌టాప్ బాప్టిస్ట్ చర్చిలో ఈస్టర్ వేడుకలకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ప్రతి ఒక్కరికి ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాభావానికి ప్రతీకగా క్రైస్తవుల సేవలు ఉంటాయని అనారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం క్రైస్తవుల సోదరీమనులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్, చర్చి చైర్మన్ రాబిన్ బోస్, స్పీకర్ రేవ్ సంపత్ కుమార్, రేవ్ పూర్ణచందర్ , లియోనార్డ్ తదితరులు పాల్గొన్నారు.

**వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం**

గౌతంనగర్ డివిజన్ ఇందిరానెహ్రూనగర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ఏకే. మురుగేష్, కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ తదితరులు హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలకృష్ణ, పెంటయ్య, మహావీర్, బీఆర్ఎస్ నాయకులు రాముయాదవ్, బైర్ అనిల్ నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి




**మల్లాపూర్, మార్చి 31**: ఈస్టర్‌ను పురస్కరించుకొని మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ గోస్పెల్ బాపిస్ట్ చర్చిలో చర్చి పాస్టర్లు నిర్వహించిన వేడుకకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై పాస్టర్లు,సభ్యులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో ఉచిత అంబలి కేంద్రం ప్రారంభించిన లక్ష్మారెడ్డి

**ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం**

**రామంతాపూర్**: నాచారం డివిజన్ పరిధిలో దాచెపల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శరత్‌బాబు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత అంబలి కేంద్రాన్ని బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లికార్జున్ గౌడ్,ట్రస్టు సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను కలిసిన మైనార్టీ నాయకుడు బద్రోద్దీన్



**రామంతాపూర్,మార్చి 31**: రంజాన్‌ను పురస్కరించుకొని ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్‌ను మైనార్టీ నాయకుడు బద్రోద్దీన్ కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ అతనికి ఖర్జూర తినిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా మల్లికార్జున స్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి, భక్తులు

**శామీర్‌పేట, మార్చి 31** : మల్లికార్జునుడి కల్యాణం వైభవంగా జరిగింది. తూంకుంట మున్సిపాలిటీలో నూతనంగా నిర్మించిన మల్లికార్జునస్వామి(మల్లన్న) ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు, ప్రజలు, తూంకుంట వాసులు స్వామివారి కల్యాణంలో పాల్గొని మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, వజ్రేశ్‌యాదవ్, మాజీ ఎంపీపీలు చంద్రశేఖర్‌యాదవ్, యాదగిరి, బీఆర్ఎస్ తూంకుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వాణివీరారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజలు ఉన్నారు.

## అయ్యప్పకు పూజలు



ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

**చర్లపల్లి, మార్చి 31**: ఏఎస్‌రావునగర్‌లోని డాక్టర్ హోమిజే బాబా కమ్యూనిటీహాల్ ఆదివారం నిర్వహించిన అయ్యప్ప జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, శ్రీజగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహ సంస్థాన్ పీఠాధీశ్వరులు జగద్గురు అభినవోద్దండ విద్యా శంకర భారతి స్వామి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బీజేపీలోకి నాగారం మున్సిపల్ చైర్మన్



బీజేపీలో చేరుతున్న నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 31**: నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ చేరారు. నాగారంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన చేరారు. ఆయనతో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ చేరారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం



నేతాజీనగర్ పార్కులో వాకర్స్‌తో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి

**చర్లపల్లి, మార్చి 31**: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందమల్ల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ నేతాజీనగర్ పార్కులో మార్నింగ్ వాక్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవరెడ్డి, అంజిరెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, నాగరాజు, రాజు, అల్లూరయ్య, సత్యనారాయణ, ప్రవీణ్, అనిల్, వెంకటేశ్, లింగం పాల్గొన్నారు.

## గౌతంనగర్‌లో మహిళా మోర్చా సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల జమున తదితరులు

**నేరేడ్‌మెట్, మార్చి 31**: గౌతంనగర్ డివిజన్ మహిళా మోర్చా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జమున మాట్లాడుతూ నరేంద్ర మోదీ అమలు చేసిన పథకాల గురించి మహిళలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు ఎస్. లక్ష్మణ్, మహిళా అధ్యక్షురాలు మంజుల,స్వర్ణలత, పుష్పలత, సుధా, రీతు, బాలసుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్యాలు

**ఉప్పల్,మార్చి 31**: వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్‌లోని శిల్పారామంలో ఆదివారం నృత్యప్రదర్శనలు చేపట్టారు. అన్నమయ్య అమృతధార కూచిపూడి నృత్యప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అన్నమయ్య సంకీర్తనలు, వినరో భాగ్యము, విన్నపాలు, నారాయణతే, ఒకపరికొకపరి, భావములోన, గోవిందా, గోవిందా, తదితర అంశాలలో నృత్యాలు నిర్వహించారు. కళాకారులు నీరజ, వాసవి, తదితరులు ప్రదర్శించి, సందర్శకులను మెప్పించారు. ఈ కార్యక్రమంలో ఉషాగాయత్రి శిష్యబృందం పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న 'ప్రమీల కాపురం' నాటిక ప్రదర్శన



నాటిక ప్రదర్శనలో ఓ సన్నివేశం

**మల్లాపూర్, మార్చి 31**:రాష్ట్ర చలన చిత్ర టీవీ నాటక రంగ అభివృద్ధి సంస్థ సౌజన్యంతో మండవల్లి ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ నెహ్రూనగర్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ప్రమీల కాపురం సందేశాత్మక నాటిక ప్రదర్శన నిర్వహించారు. రక్తకన్నీరు నాగభూషణం, బళ్లారి రాఘవ అవార్డు గ్రహీత మాడుగుల వెంకట కృష్ణమోహన్ రచన, నటన దర్శకత్వం వహించిన ఈ నాటిక ప్రదర్శనలో నటీనటులు తమ నటనను ఎంతో చక్కగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ఈ నాటిక ప్రదర్శలో నట వర్గం మాడుగుల కృష్ణమోహన్, సహజనటి నట చంద్రకళ బిరుదు గ్రహీత జి. మనుప్రియ, ఐరేని రమేష్ గౌడ్, సత్యనారాయణ, ఎం.వి.ఎస్ ఫణిందర్, ఎం.వి. సాయి పవన్, ఇంతియాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రాగిరి మోహన్‌రెడ్డి

**ఉప్పల్, మార్చి 31** : నాచారంలోని భవానినగర్ కాలనీ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి బీరెడ్డి హరినాథరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.



ఎన్నికైన నూతన కార్యవర్గం

**నూతన కార్యవర్గ సభ్యులు**

కాలనీ అధ్యక్షుడిగా రాగిరి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా భవాని అశోక్, పిసర్ల విష్ణువర్ధన్‌రెడ్డి, బోపల్లి శ్రీనివాస్, రాయుడు, రమేష్‌చారి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల మధుసూదన్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా వెంకటేశ్వర్లు, తోట రమేష్, శ్రీధర్‌రెడ్డి సామల సురేందర్, కొండం శ్రీధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా నవీన్‌గౌడ్, సంతోష్‌కుమార్, జనార్దన్‌రెడ్డి, రాంమోహన్, భాస్కరచారి, కోశాధికారిగా ఆనంద్‌కుమార్, గౌరవ సలహాదారులుగా మధుసూదన్‌రెడ్డి, నారా యణ, రాజిరెడ్డి, కామేశ్వర్‌రావు, వినోద్ కుమార్, నర్సింగ్‌రావు, హన్మంతరెడ్డి, కాళాదాసు, వెంకటేష్, రాములు, మహిళా ప్రతినిధులుగా వినోదరెడ్డి, సత్యలక్ష్మిలను ఎన్నుకున్నారు.

## నవోదయలో మెరిసిన ఆణిముత్యాలు



నవోదయలో సీటు సాధించిన ఆకుల వర్షిత

**జవహర్‌నగర్, మార్చి 31**: జవహర్ నవోదయ విద్యాలయ 2024 ప్రవేశ పరీక్షలో ఆకుల వర్షిత సీటు సాధించి టాపర్‌గా నిలిచింది. జనవరి 20న దేశవ్యాప్తంగా నవోదయ విద్యాలయ అర్హత ప్రవేశ పరీక్షను నిర్వహించారు. కాప్రా మండల పరిధి జైకిసాన్‌నగర్‌కాలనీలో ఆకుల నర్సయ్య, తల్లి మహేశ్వరి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడుతో కలిసి నివాసముంటున్నారు. పెద్ద కుమార్తె ఆకుల వర్షిత ఆదివారం వెలువడిన నవోదయ ఫలితాల్లో ప్రత్యేక ప్రతిభను కనబరిచి టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ఆకుల వర్షిత మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతూ ఇండియన్ అడ్మినిస్ట్రేటీవ్ సర్వీస్(ఐఎఎస్) కావడమే లక్ష్యమని, పేద ప్రజలకు మెరుగైన పాలనను అందించడానికి కృషి చేస్తానని చెప్పింది. నవోదయ పరీక్షలో సీటు సాధించడం తో కుటుంబసభ్యులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

**నవోదయకు 26 మంది ఎంపిక**

**మేడ్చల్ కలెక్టరేట్**: జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షలో 26 మంది అర్హత సాధించారని క్రాంతి కీన్ స్కూల్ నిర్వాహకుడు తెలిపారు. తమ సంస్థ నుంచి 62 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరు కాగా 26 మంది ఎంపికయ్యారన్నారు. ప్రతిభతో నవోదయ సీటు సాధించిన విద్యార్థులకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు జ్ఞాపికలు ప్రదానం



విద్యార్థులకు మెమోంటోలు అందజేసిన ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్

**రామంతాపూర్, మార్చి 31**: రామంతాపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం ఎన్‌సీసీ నేషనల్ లెవల్‌లో ఉత్తమప్రతిభ చూపిన 2021 బ్యాచ్ విద్యార్థులకు ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్ మెమోంటోలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఎన్‌సీసీలో విద్యార్థులు నేషనల్ లెవల్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. అనంతరం ఎన్‌సీసీ ఇన్‌చార్జి సంతోషి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఎన్‌సీసీలో ఉత్తమ శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోఎన్‌సీసీ ప్రణీత్‌కుమార్,రాకేశ్, కృష్ణచైతన్య,చరణ్‌తేజ్ , ఎన్‌జీవోస్,హెచోవోడీ, యునిట్ బెటాలియన్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**మేడ్చల్, మార్చి 31**: ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని నాగారం మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ గూడూరు సబితాఆంజనేయులు గౌడ్ అన్నారు. మధుగౌడ్ ఆధ్వర్యంలో అంజన్న టెంట్ నిర్వాహకులు శివ, లక్ష్మణ్, వెంకట్, ధనుంజయ్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా దాన్ని వారు ప్రారంభించారు.కార్యక్రమంలో జలాల్ పాష, జైపాల్ రెడ్డి, శ్రీనివాస రావు, విజయభాస్కర్, వెంకన్న, పాపానాయక్, రమణ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఆర్యవైశ్య గ్రామ కమిటీ ఎన్నిక

**శామీర్‌పేట,మార్చి31**: ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని తుర్కపల్లి గ్రామ ఆర్యవైశ్య సభ్యులు కోరారు. శామీర్‌పేట మండలం తుర్కపల్లి గ్రామంలో ఆదివారం ఆర్యవైశ్య నూతన కమిటీని ఎన్నుకొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా శివరామయ్యగుప్తా, ఉపాధ్యక్షులు పెండ శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి గంధం శేఖర్‌గుప్తా, కార్యదర్శులుగా వినయ్‌గుప్తా, నర్సింవరావుగుప్తా, కోశాధికారిగా సతీష్‌కుమార్‌గుప్తా, కార్యనిర్వాహణ కార్యదర్శిగా గుడాల ప్రవీణ్‌కుమార్ గుప్తా, సలహాదారులుగా వెంకయ్యగుప్తా, ఆగయ్యగుప్తా, సత్యనారాయణగుప్తా, వెంకటేశ్‌గుప్తా, శ్రీనివాస్‌గుప్తాలను ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## జిల్లా సదస్సుకు హాజరు కావాలి

**మేడ్చల్, మార్చి 31**: టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న నిర్వహిస్తున్న జిల్లా సదస్సుకు హాజరుకావాలని నియోజకవర్గ జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షుడు మండల మురళీధర్, మేడ్చల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జేకే హరినాథ్ ఒక ప్రకటనలో కోరారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు–ఓటు హక్కు అనే అంశంపై సదస్సు జరుగుతుందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ సదస్సుకు విచ్చేస్తున్నారన్నారు.అదే వేదికపై జిల్లా మీడియా డెయిరీ ఆవిష్కరణ, యూనియన్ గుర్తింపు కార్డుల జారీ తదితర కార్యక్రమాలు కూడా ఉంటారన్నారు. పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరై, జయప్రదం చేయాలని వారు కోరారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**నేరేడ్‌మెట్, మార్చి 31**: గౌతంనగర్ డివిజన్ ఐఎన్ నగర్‌కు చెందిన శోభ అనారోగ్యంతో ఈనెల 21న మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ రూ.10వేలు ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందజేశాడు.

## 7న గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

**మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 31**: తెలంగాణ గిరిజన గురుకుల సైనిక పాఠశాలలో 6వ తరగతి, సైనిక కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్ష ఈనెల 7వ తేదీన జరుగుతుందని రీజినల్ కో ఆర్డినేటర్ కల్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష ఉదయం 9 నుంచి మధ్యాహ్న 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బోడుప్పల్‌లోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో జరుగుతుందని తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. టీజీటీడబ్ల్యూగురుకులం.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు పొందాలని ఆమె సూచించారు.

## అమెరికాలో.. మనబడి పిల్లల పండుగ

**మియాపూర్ , మార్చి 31** : అమెరికా దేశం జార్జియా రాష్ట్రం అట్లాంటా నగరం కమ్మింగ్‌లోని వెస్ట్ ఫార్‌సిత్ హైస్కూల్‌లో ఆదివారం సిలికానాంధ్ర మనబడి పిల్లల పండుగ అత్యంత సందడిగా వైభవంగా జరిగింది. కమ్మింగ్, మారియెట్టా , ధన్వుడి, రివర్డేల్‌కు చెందిన మనబడి పిల్లలు 260 మంది వరకు పిల్లల పండుగ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ తెలుగు భాషా ప్రావీణ్యాన్ని పద్యాలు , పాటలు, కవితలు, తేనెలొలికే మాటలతో ప్రదర్శించారు. చిన్నారులు తెలుగు భాషా ప్రాధాన్యతపై నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అట్లాంట రాష్ట్రంలోని కమ్మింగ్ సహా పలు ప్రాంతాలలో నివసించే వెయ్యి మందికి పైగా తెలుగు వారు ఈ వేడుకలలో పాల్గొన్నారు. మన బడి సమన్వయ కర్త రావిళ్ల విజయ్ , కమ్మింగ్ సమన్వయ కర్త మాడు గౌరీధర్, మామిళ్ల వెంకట రంగయ్య లోకనాథం,కాంచనపల్లి సుచేతలు తెలుగు భాష ప్రాముఖ్యత , మన బడి ప్రస్థానం, భవిష్యత్‌లో భాషాభివృద్ధికి చేపట్టబోయే కార్యాచరణను వివరించారు. సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్న చిన్నారులకు నిర్వాహకులు బహుమతులను అందించారు.

## ప్రతిభా స్కూల్‌లో కిడ్స్ కాన్వకేషన్ డే




విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్‌రావు.

**రామంతాపూర్,మార్చి 31**: రామంతాపూర్ ఇందిరానగర్‌లో ప్రతిభా స్కూల్‌లో ఆదివారం కిడ్స్ కాన్వకేషన్ డే పోగ్రాంను కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ప్రారంభించారు.విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను కార్పొరేటర్ అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ,ఇన్‌చార్జి ప్రియాంక,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ ప్రారంభం



అన్నోజిగూడ పాఠశాలలో ఆర్‌ఓ నీటి ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న బి.పవన్ రెడ్డి.

**ఘట్‌కేసర్,మార్చి31**: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు ఐడియా ఎస్టేట్ ఎండీ బి.పవన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ చేంజ్ మేకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌వో నీటి ప్లాంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**దుండిగల్,మార్చి 31**: నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం గా ఉండవచ్చునని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గోకరాజు రంగరాజు కళాశాల సమీపంలో ఆదివారం పతాంజలియోగా ఆధ్వర్యంలో నిర్వహించి కుటుంబయోగా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్వాహకులతో కలిసి ఆయన యోగా చేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నిత్యం శారీరక,మానసిక శ్రమతో ఇబ్బందులు పడుతున్న వారు యోగాచేయడం ద్వారా బీపీ,షుగర్ వంటి రుగ్మతల నుండి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునన్నారు.కార్యక్రమం లో నిర్వాహకులు కే.జనార్దన్,మల్లికార్జున్,నాగేశ్వరరావు,లక్ష్మారెడ్డి,బైండ్ల నాగేశ్,ఇంద్రసేనారెడ్డి, శ్రీలక్ష్మి, ఖాసీ, ప్రేమ్‌కుమార్,సత్తిరెడ్డి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేనేత హస్తకళా ప్రదర్శన పొడిగింపు



ఎగ్జిబిషన్‌లో చీరలను తిలకిస్తున్న వినియోగదారులు

**ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 31**: హబ్సిగూడలోని ఐఐసీటీ స్టాఫ్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్ హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్, సేల్స్ ప్రదర్శనకు వినియోగదారుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్న నేపథ్యంలో ప్రదర్శనను ఈ నెల 7వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు నిర్వాహకులు వికాస్ జైన్ తెలిపారు. వివిధ రకాల వస్తువులు, సరికొత్త డిజైన్లతో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని భారీగా కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. నాణ్యమైన ఉత్పత్తులను అందించి, వినియోగదారుల మన్ననలను పొందడమే లక్ష్యంగా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. నగర ప్రజలకు అన్ని రకాలైన ఫ్యాషన్ వస్త్రాలన్నింటిని ఒకే వేదికపైకి అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కళాసిల్క్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. 50 స్టాల్స్ ఏర్పాటు చేసిన ఈ వస్త్ర ప్రదర్శనలో చీరాల, కుప్పడం, పట్టు చీరలు, మంగళగిరి పట్టు శారీస్, బ్లాక్ ప్రింట్ సిల్క్ శారీస్, ఫ్యాబ్రిక్స్, ఖాదీ దుస్తులు, పోచంపల్లి శారీస్, సల్వార్ సూట్స్‌తో పాటు కశ్మీర్ శాల్స్ కళాఖండాలు, హ్యాండీక్రాఫ్ట్స్ జ్యువెల్లరీ, పెయింటింగ్స్, జూట్ బ్యాగ్స్, క్రాకరీతో పాటు విభిన్నమైన వస్తువులు ప్రదర్శనలో కొలువుదీరాయని వివరించారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందన్నారు. అత్యంత నాణ్యమైన వస్తువులు అతి తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నందున వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**
O.S No. 432 OF 2022
Between:
Sri. A.Upendra ...Plaintiff
AND
Smt.Kavita Patnam ...Defendant
To
Smt.Kavitha Patnam W/o. Achyutha Rao Aged about 52 years, Occ: Household, R/o. Plot No.78, Maha Laxmi Nagar, Cherlapally Near Railway Station, Medipally Mandal, Medchal-Malkajgiri District - 501 301.

**NOTICE**

The Plaintiffs have filed the above suit for DECLARATION OF TITLE AND RECOVERY OF POSSESSION IN RESPECT OF Plot bearing No. 78 admeasuring 250 Sq. yards in Sy.No. 188 & 189 situated at block no.2, old village, Cherlapally, under GHMC, Kapra Circle, Ghatkesar Mandal, MEDCHAL - MALKAJGIRI DISTRICT (old Ranga Reddy District) To declare the layout vide permit No. 5688/94 on file No. 15682/P7/HUDA/97 as null and void and binding on the plaintiffs against the defendant and the said suit is posted to 15-04-2024 at 10.30 a.m. for your appearance personally or through an advocate in the above said court, failing which, the matter will be decided on merits.
**(BY ORDER OF THE COURT)**
Sd/- **KOTHA JANARDHAN REDDY**
Advocate
# 7-290/1, KJR Residency
Karmanghat, Shakthinagar
Near TKR Kaman, Hyd-97.